పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి

- మంజూరైనపను లకుఅ ంచనాలు రూపొందించాలి
- విద్యాధికారులకుక లెక్టర్ ఉదయ్‌కుమార్‌ఆ దేశాలు

మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

.నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 15 : వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు, పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై సోమవారం ఐడీవోసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 839పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు ద్వారా మంజూరైన పనులు అన్నింటికీ అంచనాలు రూపొందించాలన్నారు. ప్రతి పాఠశాలకు రూ.25వేల చొప్పున విడుదల చేసిన నిధులతో పనులన్నింటినీ పూర్తి చేయించాలని ఆదేశించారు. మే 31లోగా మంజూరైన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

22 నుంచి సలేశ్వరం జాతర

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 15: ఈ నెల 22నుంచి 24వ తేదీ వరకు జరిగే సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, ఇతర జిల్లా అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు లేకుండా భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. మూడు రోజుల పాటు భక్తులను పరహాబాద్ నుంచి లోపలికి అనుమతిస్తామన్నారు. అడవిలోకి ప్లాస్టిక్ వస్తువులు అనుమతించవద్దని సూచించారు. రాత్రి వేళ నడిచే భక్తుల కోసం సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులు విరివిగా నడిపించాలన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, వైద్య సిబ్బంది, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి, అటవీ, పోలీస్‌శాఖ అధికారులు, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 15 : 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యాన్ని వెంటనే అప్పగించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ మిలర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సీతారామారావు (రెవెన్యూ)తో కలిసి సీఎంఆర్(కస్టమ్ మిల్డ్ రైస్) బియ్యం సరఫరాపై రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 వానకాలానికి సంబంధించి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు తక్షణమే అందించాలన్నారు. సీఎంఆర్ ఎఫ్‌సీఐకి అప్పజెప్పాల్సిన 47వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లర్లు గడువులోగా అందించకుంటే మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామికుమార్, జిల్లా మేనేజర్ బాలరాజు, జిల్లాలోని మిల్లర్లు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌కు ప్రిన్సిపల్ సివిల్ జడ్జిని కేటాయించాలి

- కొల్లాపూర్ బార్ అసోసియేషన్‌సభ్యు లవిన తి


ప్రియదర్శినికివిన తిపత్రాన్నిఅ ందజేస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

కొల్లాపూర్, ఏప్రిల్ 15 : కొల్లాపూర్ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిని కేటాయించాలని కోరుతూ కొల్లాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టులో పోర్ట్ పోలియో న్యాయమూర్తి ప్రియదర్శిని సోమవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలిపారు. వినతిపత్రం సమర్పించి వారిలో హైకోర్టు బార్ కౌన్సిల్‌సభ్యులు భుజంగరావు, హన్మంత్‌రెడ్డి, డీఎల్ పాండు, కొల్లాపూర్ న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, కురుమూర్తి, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

అంబేద్కర్‌ను అవమానించడమే ప్రజాపాలనా?

- దేవని కుమార్ మాదిగ

కొల్లాపూర్, ఏప్రిల్ 15 : హుస్సేన్‌సాగర్ వద్ద బీఆర్ఎస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. కానీ సీఎం రేవంత్‌రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల వేయకపోక పోగా అక్కడ అధికారికంగా జయంతిని నిర్వహించకుండా రాజ్యాంగ నిర్మాతను అవమానించారని దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ మాదిగ ఆరోపించారు. ఇదేనా ప్రజాపాలన అని ఆయన ప్రశ్నించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇవాళ ఆయన సీఎం హోదాలో ఉన్నారంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్షేనన్నారు. అంబేద్కర్ మాల మాదిగలతోపాటు అన్ని సామాజిక వర్గాలకు నాయకుడని, రిజర్వేషన్ ఫలాలు పొందుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయకపోవడం దళిత జాతిని అవమానపర్చినట్లేనన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పేదొకటి, చేసేది మరొకటని, దళిత, బడుగు బలహీనవర్గాలపై కాంగ్రెస్ వివక్షత చూపుతున్నదని, ప్రజలు ఆలోచించి పార్లమెంట్ ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

మొక్కలు ఎండిపోకుండా చర్యలు

- డీఆర్‌డీవోఓ బులేశ్

ఉప్పునుంతల, ఏప్రిల్ 15 : మండలంలోని వెల్టూర్, ఈరటోనిపల్లి గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను డీఆర్‌డీవో ఓబులేశ్ సోమవారం పరిశీలించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం వేళ పనులు చేయాలని సూచించారు. కూలీలకు తాగునీరు, నీడ వసతి కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీలకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏపీవో సుదర్శన్‌గౌడ్, ఈసీ కుర్మారెడ్డి, టీఏలు సింగోటం, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అబద్ధపు హామీలతో వంచించిన కాంగ్రెస్

- బీజేపీ మతతత్వ పార్టీ
- పదేండ్ల కేసీఆర్ పాలన, అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి
- కల్వకుర్తి మార్నింగ్ వాక్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కల్వకుర్తి బస్టాండ్ వద్ద హోటల్‌లో వడలు వేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్

కల్వకుర్తి, ఏప్రిల్ 15 : అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాల మైదానంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి ఆర్ఎస్‌పీ మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. వాకర్స్‌తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే ప్రజలకు చుక్కలు చూపిస్తుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి చుక్కలు చూపాలని ఓటర్లను కోరారు. పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిందన్నారు. బీజేపీ మతతత్వ, నయవంచన పార్టీ అని, ఆ పార్టీకి ఓటేస్తే దేశ భవిషత్‌ను విస్మరించినట్టేనన్నారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలోని టిఫిన్ సెంటర్ వద్ద ప్రజలతో మాట్లాడారు. టిఫిన్ సెంటర్‌లోని బాండిలో వడలను వేసి ప్రచారం నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కోరారు. మార్నింగ్ వాక్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, ఈశ్వరయ్య, శ్రీధర్, గోపాల్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి

- పీఆర్ ప్రిన్సిపల్‌సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా

కొల్లాపూర్, ఏప్రిల్ 15 : జిల్లా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా నీటిని లిఫ్ట్ చేయాలని పీఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు శివారులో నల్లమల అటవీలోని కోతిగుండు వద్ద కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లా కలెక్టర్లు ఉదయ్‌కుమార్, తేజస్‌నందలాల్‌పవార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కోతిగుండు వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ వద్ద నీటి నిలువల లభ్యతపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు తీసుకున్న చర్యలపై కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. ఆయన వెంట మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కోతిగుండువద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్‌నుప రిశీలిస్తున్న సందీప్ కుమార్ సుల్తానియా

ఉత్సవాల ఏర్పాట్లనుప రిశీలిస్తున్న ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్

బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్పీ వైభవ్ గైక్వాడ్

చారకొండ, ఏప్రిల్ 15: అపర భద్రాదిగా పేరుగాంచిన సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ పేర్కొన్నారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించి మాట్లాడారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ట్రాఫిక్‌కు సమస్య తలెత్తకుండా ఆయా రూట్లలో పార్కింగ్ లోనే వాహనాలు నిలపాలన్నారు. ఆలయం వద్దకు వాహనాలను పరిమితికి మించి అనుమతించొద్దని సూచించారు. బ్రహ్మోత్సవాలకు 200 మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్దండ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి చెప్పారు. అనంతరం ఎస్పీ వైబవ్ గైక్వాడ్, కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామశర్మ, ఎస్సై రాజశేఖర్, అర్చకులు లక్ష్మణ్‌శర్మ, మురళీశర్మ, ప్రవీణ్‌శర్మ, నాయకులు నర్సింహారెడ్డి, రూప్‌సింగ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సిరుసనగండ్ల బ్రహ్మోత్సవాలు

- 17న రాములోరి కల్యాణం
- 18న చిన్న, 20న పెద్ద రథం
- భారీగా తరలిరానున్న భక్తులు

చారకొండ, ఏప్రిల్ 15: అపర భద్రాదిగా పేరుగాంచిన చారకొండ మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ముందుభాగంలో కొండను చదును చేసి 50వేలమంది భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. కొండపై రథాలు, యజ్ఞాలు చేసుకునేందుకు విశాలమైన భవనాన్ని నిర్మించారు.

బ్రహ్మోత్సవాల వివరాలు..

నేడు ధ్వజారోహణం, అభిషేకం, అలంకరణ, సహస్రనామార్చన, మధ్యాహ్నం 12 గంటలకు మాస కల్యాణం, 17న మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణం, హనుమత్ సేవ, 18న చిన్నరథం (పూలతేరు), 19న గరుడ వాహన సేవ, 20న అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు, రాత్రికి పెద్దరథం (బ్రహ్మోత్సవం), 21న అభిషేకాలు, అర్చనలు, నాగబలి, పూర్ణాహూతి, గజసేవ, రాత్రికి దోపోత్సవం, 22న చక్రతీర్థం, పల్లకీసేవ, రాత్రికి ద్వాదశారాధన, ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రామశర్మ, ఈవో రఘు తెలిపారు.

ఆలయ గోపురం

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలి

మాట్లాడుతున్న ర్సింహము దిరాజ్

వెల్దండ, ఏప్రిల్ 15 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెర్కూర్ మాజీ ఉప సర్పంచ్ నర్సింహ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగు, సాగు నీటికి గోసపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం మందలించే దిక్కులేదని విమర్శించారు. రైతుబంధు ఇస్తామని చెప్పి నోట్లో మట్టి కొట్టి ఎంతోమంది రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ఇప్పటికీ ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలకు తెలంగాణ ప్రజలు మోసపోయారని, పార్లమెంట్ ఎన్నికల్లో అది పునరావృతం కావొద్దన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని, పేదల బాగోగులు తెలిసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పోతెపల్లి కొండల్‌యాదవ్, చొక్కన్న పల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారు

వంగూరు, ఏప్రిల్ 15 : ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎంపీటీసీ సాయిలు సోమవారం ప్రకటనలో విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తానని మాట తప్పారని, మహిళలకు నెలకు రూ.2,500 అని చెప్పి వారి నోట్లో మట్టి కొట్టిందన్నారు. వడ్లకు రూ.500 బోనస్ బూటకమన్నారు. రైతులకే కాకుండా అన్ని రకాల వర్గాలకు రేవంత్ సర్కార్ నేడు మొండి చేయి చూపి నిలువునా ముంచిందని మండిపడ్డారు.

మొక్కలకు నీటి సరఫరా

వంగూరు, ఏప్రిల్ 15 : మండలంలోని ఆయా గ్రామాల్లో హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోవడంతో 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో నీరు లేక వాడిపోతున్న ఉపాధి మొక్కలు పేరిట కథనాన్ని ఆదివారం ప్రచురితం చేసింది. దీనిపై అధికారులు స్పందించారు. ఎంపీడీవో విజయభాస్కర్ అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులను ఆదేశించడంతో సోమవారం గాజరలో రోడ్డు పక్కన గతంలో నాటిన మొక్కలకు నీటిని సరఫరా చేశారు.

మొక్కలకునీ టినిఅం దిస్తున్న సిబ్బంది

సదస్సులో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 15: దేశంలో బీజేపీ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని సమాధి చేసే దిశగా పాలన కొనసాగుతుందని, దేశంలోని నవరత్నాల వంటి ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నదని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లేకుండా చేస్తుందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ ఆరోపించారు. అందుకే దేశంలో బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో సామాజిక సంఘాలు, తెలంగాణ గిరిజన సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ప్రజా సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి రాశారన్నారు. అట్టి రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే ప్రక్రియను బీజేపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించకపోతే రాజ్యాంగాన్ని కాపాడుకోలేమని, రిజర్వేషన్లు కోల్పోతే సామాజిక న్యాయమే ఉండదని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఉన్నత విద్యకు అట్టడుగు పేదలను, గిరిజన, దళిత, బీసీలను దూరం చేసే కుట్రకు తెరలేపిందని, దీనిని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలన్నారు. బీజేపీ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు దళిత ,గిరిజనుల పైన 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు పెరిగాయని, ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళిత మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా అభద్రతలో జీవిస్తున్నారని ఆరోపించారు. అనంతరం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఏపీ మల్లయ్య మాట్లాడగా కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు, సామాజిక సంఘాల నాయకులు నర్సింహ, నాగరాజు, బాలయ్య, క్రాంతికుమార్, భాస్కర్, అశోక్, శివవర్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 15 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఎస్పీకి ఫిర్యాదులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజావాణికి వచ్చిన ఏడు ఫిర్యాదులను ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు తెలిపి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ముమ్మరంగా ప్రచారం

ఊర్కొండ, ఏప్రిల్ 15 : మండలంలోని బొమ్మరాజుపల్లి, రాంరెడ్డిపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి పాల్గొని గడప గడపకూ తిరుగుతూ డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

తిమ్మాజిపేట, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలో రూ.5 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులు ఎన్నికలు రావడంతో నిలిచిపోయాయి. ప్రస్తుతం ఆ పనులు ప్రారంభం కావడంతో ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఏబీవీపీ కన్వీనర్‌గా వెంకటేశ్

తిమ్మాజిపేట, ఏప్రిల్ 15 : ఏబీవీపీ మండల కన్వీనర్‌గా వెంకటేశ్ నియమితులయ్యారు. సోమవారం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చందు, శ్రీశైలం వెంకటేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

ముగ్గురిపై బైండోవర్ కేసు

అమ్రాబాద్, ఏప్రిల్ 15 : ఈనెల 13న మండలంలోని దోమలపెంటలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు పట్టుబడ్డారు. వారిపై బైండోవర్ కేసు నమోదు చేసి అమ్రాబాద్ తాసీల్దార్ సరిత ఎదుట సోమవారం ప్రవేశపెట్టారు. మద్యం విక్రయాలు ఆపాలని, మరోమారు పట్టుబడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నిందుతులను రూ.2లక్షల పూచీకత్తుతో ముగ్గురిని విడుదల చేస్తున్నట్లు తాసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు

ఉప్పునుంతల, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలోని కేదారేశ్వరాలయంలో నేటి నుంచి 19 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. 16న సాయంత్రం ఎదురుకోళు, 17న ఉదయం సీతారాముల కల్యాణం, అనంతరం తీర్థప్రసాద వితరణ, 17న సాయంత్రం కోలాటం పోటీలు, 18న తెల్లవారుజామున రథోత్సవం, 10 గంటలకు జూనియర్ విభాగం వృషభరాజుల అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదానం, 19న ఉదయం 10గంటలకు సీనియర్ విభాగం వృషభరాజుల అంతర్రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు, సాయంత్రం బహుమతుల ప్రదానం ఉన్నట్లు తెలిపారు.

శ్రీరామగట్టుపై..

మండలంలోని కంసానిపల్లి సమీపంలో ఉన్న రామగట్టుపై సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు శేఖర్‌రెడ్డి, కొట్టే శ్రీను పేర్కొన్నారు. బుధవారం రాములోరి కల్యాణం, గురువారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్యాణం రోజున అన్నదానం ఉంటుందని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఓటుహక్కుపై అవగాహన

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 15 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి రాజేశ్వరి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలసదనంలో అచ్చంపేట, బల్మూరు ప్రాజెక్టు పరిధిలోని దివ్యాంగులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీవీ ప్యాట్, ఈవీఎంలపై క్షేత్ర స్థాయిలో వివరించారు. కార్యక్రమంలో డీటీ రేఖ, సీడీపీవోలు దమయంతి, లక్ష్మి, కమల, బాలసదన్ సూపరింటెండెంట్ భాగ